**21.05.2020**

**అమరావతి**

## పులివెందుల ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా)పై సీఎం శ్రీ వైఎస్ జగన్ సమీక్ష

- సమీక్షకు హాజరైన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ హరికిరణ్, పాడా అధికారులు
- పులివెందుల మెడికల్ కాలేజి శంకుస్థాపన, ‍పనుల పురోగతి వివరించిన అధికారులు, ఆగస్టు కల్లా టెండర్ల ప్రక్రియ మొదలుపెట్టిట త్వరితగతిన పూర్తిచేసి ఈ సంవత్సరంలోగా మెడికల్ కాలేజి పనులు ప్రారంభించాలన్న సీఎం
- జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ – చక్రాయపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగిన సీఎం, వీలైనంత త్వరగా పనులు గ్రౌండింగ్ కావాలని అధికారులను ఆదేశించిన సీఎం. యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకల్లా జ్యుడిషియల్ ప్రివ్యూ పూర్తి చేసి టెండర్ల ప్రక్రియకి సిద్ధం కావాలని సీఎం ఆదేశం
- వేంపల్లి మండలంలో అలవలపాడు మరియు పెండ్లూరు చెరువు, జిఎన్ఎస్ఎస్ నుంచి పిబిసి కెనాల్‌కు రూ.46.5 కోట్లతో లిఫ్ట్ స్కీంకు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరుచేయాలని ఆదేశం
- లిఫ్ట్ స్కీమ్ ద్వారా చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి యర్రబల్లి మరియు కొత్తగా నిర్మించనున్న గిడ్డంగివారి పల్లె చెరువు, యూసీఐఎల్ ప్రభావిత 7 గ్రామాలకు నీరు అందించే పనుల పురోగతి వివరించిన అధికారులు. ఈ పనులకు కూడా పరిపాలనాపరమైన అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని ఆర్థికశాఖ అధికారులను ఆదేశించిన సీఎం
- పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి స్కీమ్, మిని సెక్రటేరియట్, రోడ్ల వెడల్పు, గోడౌన్ల నిర్మాణం, పులివెందుల ఏరియా ఆస్పత్రి నిర్మాణం, వేంపల్లి సీహెచ్‌సీ నిర్మాణంపై చర్చ

- పులివెందులలో అరటి స్టోరేజి, ప్రాసెసింగ్ యూనిట్‌తో పాటు అనంతపురం, కడప వంటి అరటి సాగు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు సిద్దం చేయాలన్న సీఎం, అరటి, టమాటా, బత్తాయి పంటల దిగుబడి సమయంలో సమస్యలు రాకూడదు, రైతులు నష్టపోకుండా శాశ్వత పరిష్కారం ఉండాలి – సీఎం
- పులివెందుల స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణం, వేంపల్లిలో కొత్త డిగ్రీ కాలేజి, వేంపల్లిలో కొత్త ఉర్దూ జూనియర్ కాలేజి పనుల పురోగతి వివరించిన అధికారులు
- వేంపల్లిలో కొత్త బీసీ బాలురు, బాలికల హస్టల్, పులివెందులలో ఆటోనగర్ ఏర్పాటుపై చర్చ, ఆటోనగర్‌లో మౌలిక వసతులకు రూ.2.71 కోట్లు పాడా నిధుల నుంచి మంజూరు
- గత ప్రభుత్వం హయాంలో ట్రిపుల్ ఐటీ నిధులు పక్కదారి పట్టించిన అంశంపై చర్చ, రాష్ట్రంలో ఉండే అన్ని ట్రిపుల్ ఐటీలలో పక్కదారి పట్టిన నిధులను తిరిగి వెంటనే వెనక్కి ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించిన సీఎం, ట్రిపుల్ ఐటీలకు నిధులు ఇవ్వాల్సింది పోయి ఆ నిధులను పక్కదారి పట్టించడం సరికాదన్న సీఎం
- ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్, వైఎస్ఆర్ మెమోరియల్ గార్డెన్ డెవలప్‌మెంట్ పనులను వివరించిన అధికారులు
- మైదుకూరు, రాయచోటి నియోజకవర్గాలలో 2019 డిసెంబర్‌లో సీఎం పర్యటన సందర్భంగా చేసిన శంకుస్థాపనల పనులకు త్వరితగతిన జ్యూడిషియల్ ప్రివ్యూ పూర్తిచేసి టెండర్లు పిలవాల్సిందిగా సీఎం ఆదేశం
- కడప నగరంలో దేవుని కడప చెరువు సుందరీకరణ, మరియు రాజీవ్ మార్గ్ అభివృద్ది పనులకు రాష్ట్ర బడ్జెట్ కింద నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశం
- రిమ్స్ ఆసుపత్రి అభివృద్దిలో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ క్యాన్సర్ ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మరియు సైకియాట్రీ హస్పిటల్‌స్‌కు టెండర్ల ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని సీఎం ఆదేశం
- జమ్ములమడుగు నియోజకవర్గంలో పెండింగ్ పనులు వివరించిన అధికారులు. జులై 8, 2019న రైతు దినోత్సవం సందర్భంగా జమ్ములమడుగు నియోజకవర్గంలో ఇచ్చిన హమీ మేరకు రూ. 20 కోట్లతో ముద్దనూరు మండలంలో గంగాదేవిపల్లి, మంగపట్నం మరియు ఉప్పలూరు చెరువులకు గండికోట రిజర్వాయర్ నుంచి లిఫ్ట్ ద్వారా నింపే పనులకు పరిపాలనా అనుమతులు ఇవ్వాలని ఆదేశం
- గండికోట, చిత్రావతి రిజర్వాయర్‌లలో ఈ ఏడాది పూర్తిస్థాయిలో నీటిని నిల్వ ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి, ఈ విషయంలో అధికారులు పూర్తి శ్రద్ద పెట్టాలి

- మైనర్ ఇరిగేషన్ కింద పెండింగ్ అంశాలను సీఎం దృష్టికి తీసుకొచ్చిన అధికారులు. ముగమేరు వంకపై చెక్‌డ్యాంలు మరియు ఫ్లడ్‌బ్యాంక్‌ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని ఆదేశం
- పులివెందుల నియోజకవర్గంలో ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ శాఖ పరిధిలో రోడ్ల వెడల్పు, పెండింగ్ పనుల వివరాలు చర్చించిన అధికారులు
- అగ్రికల్చర్ అడ్వైజరీ కమిటీలు త్వరగా నియమించి మిల్లెట్‌ల సాగుకు ప్రాధాన్యతనివాలన్న సీఎం
- ఏపీ కార్ల్ పనితీరుపై అధికారులను వివరాలు అడిగిన సీఎం
- ఏపీ కార్ల్‌కు అనుబంధంగా అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ కాలేజీలతో పాటు వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ని వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్న సీఎం
- అరటి రీసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్న సీఎం, అరటి రీసెర్చ్ సెంటర్‌లో ట్రైనింగ్ వెంటనే ప్రారంభించాలన్న సీఎం
- పైడిపాలెం రిజర్వాయర్‌ను టూరిజం స్పాట్‌గా రూపొందించడంతో పాటు ఇడుపులపాయ టూరిజం సర్క్యూట్‌లో భాగంగా వైఎస్ఆర్ ఘాట్ అభివృద్ధి, బొటానికల్ గార్డెన్, ఎకో పార్క్, నెమళ్ళ బ్రీడింగ్ సెంటర్, గండి ఆలయం, మోఁపూరి భైరేశ్వర ఆలయంతో పాటు మరో 69 ఆలయాల పునరుద్దరణ, టీటీడీ కళ్యాణమండపాల నిర్మాణం, పనుల పురోగతి వివరించిన అధికారులు
- పులివెందులలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్కూల్ ఏర్పాటుపై మరింత దృష్టి పెట్టాలన్న సీఎం
- పులివెందుల నగరం అభివృద్దితో పాటు ఆర్టీసీ బస్‌స్టాండ్ తరలింపు మరియు కొత్త బస్‌స్టాండ్ నిర్మాణంపై త్వరలో మరోసారి సమావేశం ఏర్పాటుచేయాలని ఆదేశం
- నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇళ్ళు, వైఎస్ఆర్ జగనన్న హౌసింగ్ కాలనీ లేఔట్‌ను సీఎంకి చూపిన అధికారులు
- పులివెందులలో 255 ఎకరాల్లో జిల్లాలో అతి పెద్ద లేఅవుట్ చేసినట్లు వెల్లడించిన అధికారులు.
- ఒక్క పులివెందుల నియోజకవర్గంలోనే దాదాపు 15 వేల మందికి పైగా లబ్దిదారులకు ఇళ్ళపట్టాలు సిద్దం చేశామని తెలిపిన అధికారులు